www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 14 మార్చి 2023
5
చిత్తూరు

15న రీపోలింగ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో భాగంగా తిరుపతి నగరంలో ప్రిసైడింగ్ అధికారులు 229 (ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, చిన్నబజారు వీధి), 233 (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సత్యనారాయణ పురం) పోలింగ్ కేంద్రాలలో 15న రీపోలింగ్ జరగనుంది. ఆ రెండు కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగిందని, పోలింగ్ ప్రక్రియ అపి కేసులు నమోదు చేయడం తో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 15 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంట ల వరకు రీ పోలింగ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

ముగిసిన మండలి పోలింగ్

- ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- టీచర్లు 89.07, గ్రాడ్యుయేట్లు 79.48 శాతం

ఓటు వేయడానికి బారులు తీరిన దృశ్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండలి ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి ఓట్లు వేసేందుకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు పోలింగ్ స్టేషన్ల ముందు బారులు తీరారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులోని కన్నన్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల్లో నాలుగు పట్టభద్రుల నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే జూనియర్ కళాశాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు, పిసిఆర్ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీలో ఒక ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, నాలుగు పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు.

రెండు ప్రాంతాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు శిబిరాలను ఏర్పాటు చేసుకుని ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేయడంతో పాటు చాటుమాటుగా డబ్బులు పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఓట్లు వేసేందుకు వచ్చిన పట్టభద్రులు ప్రయాణఖర్చుల పేరిట పోలింగ్ స్టేషన్ల ఎదుటే రూ.1000ల నుంచి రూ.1500ల వరకు టిక్కెట్తో పాటు ఓటరు స్లిప్పు చూపిన వారికి పంపిణీ చేసి తమ అభ్యర్థికే ఓటు వేయాలంటూ ప్రాథేయపడుకున్నారు.

అధికార పార్టీ వాలంటీర్ల ద్వారా చేర్పించిన దొంగ ఓట్లు వేయించేందుకు నానా తంటాలు పడ్డారు. స్థానిక పిసిఆర్ కళాశాల వద్ద అధికార పార్టీ నాయకులు, చుడా ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి పోలింగ్ బూత్ వద్ద ఓటర్లను కలుస్తూ ప్రచార నిర్వహిస్తున్నారంటూ టిడిపి నాయకులు ఎంఎల్సి దొరబాబు వాగ్వాదానికి దిగడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య స్వల్పఘర్షణ వాతావరణం నెలకొంది.

జిల్లా కలెక్టర్, జేసి, డిఆర్ఓ స్థానిక పిఆర్ఆర్ కళాశాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డిఐజి రవిప్రకాష్, జిల్లా ఎస్పీ రిషాంత్రెడ్డిలు కన్నన్, పిసిఆర్ కళాశాలల్లోని పోలింగ్ బూత్ల వద్ద పోలీసు భద్రతను పర్యవేక్షించారు. మధ్యాహ్నం రెండుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రాడ్యుయేట్ పోలింగ్ కేంద్రాలు 69లో 57.51, టీచర్ల 40 పోలింగ్ కేంద్రాల్లో 75.12 శాతం ఓటింగ్ నమోదైంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ సమయం ముగిసింత వరకు జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓటింగ్శాతం 79.48, టీచర్ 89.07 శాతం నమోదైయింది.

పోలింగ్ వివరాలు

గ్రాడ్యుయేట్స్ మొత్తం ఓట్లు 54,152, పోలైనఓట్లు 43,039, ఇందులో పురుషులు 35,189, పోలైన ఓట్లు 28,285, మహిళా ఓటర్లు 18,960, పోలైన ఓట్లు 14,754. టీచర్లు మొత్తం ఓటర్లు 3,887, పోలైన ఓట్లు 3,462. ఇందులో పురుషులు మొత్తం ఓటర్లు 2,341. పోలైన ఓట్లు 2,117, మహిళా మొత్తం ఓటర్లు 1,546 పోలైన ఓట్లు 1,345 ఉన్నాయి.

ప్రశాంతంగా ఎంఎల్సి ఎన్నికలు: డిఐజి రవిప్రకాష్

జిల్లాలో చిన్నచిన్న ఘటనలు మినహా అన్ని ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎంఎల్సి ఎన్నికల పోలింగ్ పూర్తిచేశామని అనంతపురం రేజ్ డిఐజి రవి ప్రకాష్ తెలిపారు. స్థానిక కన్నన్, పిసిఆర్ కళాశాల్లో నిర్వహిస్తున్న ఎంఎల్సి ఎన్నికల బందోబస్తును జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పటిష్టమైన భద్రత నడుమ ఎన్నికలు ఏదైనా సమస్య వస్తేనే పోలింగ్ బూత్లోని పోలింగ్ అధికారి అనుమతిలో వెళ్ళాలని ఆదేశించిన్నట్లు చెప్పారు.

కన్నన్ కళాశాల్లో పోలింగ్ భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఐజి

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ ఎం. హరినారాయణన్

ఓటు వేసిన జెసి వెంకటేశ్వర్

ఓటు వేసిన డిఆర్ఓ రాజశేఖర్

ఓటు వేసి... ఫోటో తీసి...!

- సోషియల్ మీడియాలో వైరల్ - కేసు నమోదు చేసిన పోలీసులు



రామకుప్పం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకరిపై కేసు నమోదు అయిన సంఘటన రామకుప్పం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం బాలుర జడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ సమయంలో మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన శ్రీవర్ధన్ అనే వ్యక్తి పోలింగ్ గదిలోకి వెళ్లి బ్యాలెట్ పేపర్ పై ఓటు వేసి, ఫోటో తీసి సోషల్ మీడియాలో స్టేటస్గా పోస్ట్ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే సమయంలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదు. ఈ ఘటనపై ఎన్నికల అధికారి కృష్ణయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫోటో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.కృష్ణయ్య తెలిపారు.

కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ను పరిశీలించిన కలెక్టర్

సోమవారం ఉదయాన్నే జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరినారాయణన్ కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నుండీ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఉదయం ఎనిమిది గంటలకు జిల్లాలోని 100 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలను పరిశీలించారు.

కంట్రోల్ రూమ్ నుండీ పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సోమవారం ఉదయం పరిశీలించారు. పీసీఆర్ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, బీఎస్ కన్నన్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్యం నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను చేపట్టారు. ఈ పనులను కమిషనర్ పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సామియాన, బారికేడ్ల ఏర్పాటును పరిశీలించారు. మెడికల్ డెస్క్ను, హెల్ప్ డెస్క్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ సెంటర్ వద్ద ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట నగరపాలక శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్

కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించి డిఆర్ఓ

ఈనెల 16వ తేదీ నిర్వహించనున్న ఎంఎల్సి ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను డిఆర్ఓ రాజశేఖర్, జెడ్పి సిఇఒ ప్రభాకర్రెడ్డి సోమవారం ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించారు. కౌటింగ్ ప్రక్రియపై అధికార్లకు సిబ్బందికి సూచనలు చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించే కౌటింగ్కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

ఐదు నెలల చంటి బిడ్డతో ఓటు వేసిన జయశ్రీ

సోమల: మండల కేంద్రం సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రానికి ఐదు నెలల చంటి బిడ్డతో జయశ్రీ ఓటు వేసింది.

వైద్యసిబ్బంది సేవలు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది రహిమా, గీత, మదనిక, భూదేవి, ఆశా కార్యకర్తలు విజయకుమారి, వరలక్ష్మి, నాగరత్న, మంజుల, గుణవతి వైద్యసేవలను అందజేశారు.

బారులు తీరిన ఓటర్లు : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలో ఉదయం 8గంటలకు మందకొడిగా ప్రారంభమైనా 9.45 గంటల నుంచి వేగం పెంచుకుని ఒక్కసారిగా అధికసంఖ్యలో ఓటర్లు కేంద్రానికి రావడంతో ఓటర్లతో క్యూలైన్లు బారులు తీరాయి. పోలింగ్ కేంద్రంలోని సిబ్బంది వేగంగా విధులు నిర్వహిచడం లేదని అందువల్లే తాము గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని పలువురు ఓటర్లు అక్కడి అధికారులతో ఫిర్యాదుచేశారు. తాగునీరు కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదని ఓటర్లు నీళ్ల బాటిల్స్ తెచ్చుకున్నా వాటిని తమ వద్ద ఉంచుకునేందుకు అనుమతించ లేదన్నారు. ఎండలో దాహానికి నీరులేక పలువురు ఇబ్బంది పడ్డారు. పలువురు ఓటర్లు కేంద్రానికి వచ్చి బారులు తీరిన క్యూలైన్ చూసి వెనక్కి వెళ్లిపోయారు. ఇదే క్రమంలో గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉన్న ఓటర్ల మధ్యలో నుండి నీకు ఫోన్పే ద్వారా అమౌంట్ వేశారా? గూగుల్ పే ద్వారా అమౌంట్ వేశారా? నేరుగా ఇచ్చారా? అంటూ మాట్లాడుకోవడం కనిపించింది. ఒకే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం, పట్టభద్రుల ఓట్లు అధికసంఖ్యలో ఉండడంతో ఆలస్యమవుతోందన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి పెద్దిరెడ్డి

పోలింగ్ సరళిని పరిశీలించిన సీఐ: ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ సరళిని, భద్రతను చౌడేపల్లి రూరల్ సిఐ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలిస్తూ పోలీస్ సిబ్బందికి సూచనలను అందజేస్తూ ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన దాఖలాలు లేవని తెలిపారు.

ఓటుహక్కును వినియోగించుకున్న మంత్రి పెద్దిరెడ్డి

మండల కేంద్రమైన సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన ఎమ్మెల్సీ ఓటును సోమవారం సద్వినియోగం చేసుకున్నారు.



సోమలలో ఎన్నికల తీరు పరిశీలిస్తున్న సిఐ

సోమల: మండల కేంద్రమైన సదుం జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యాయి. పోలింగ్ కేంద్రంలో సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై మారుతీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వరప్రసాద్, ఇతర రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాలసముద్రం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 399కి 340 ఓట్లు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 10 ఉండగా 10 ఓట్లు పోల్అయ్యాయి. ఉదయం నుండే ఎన్నికల కేంద్రంలో పట్టభద్రులు క్యూలో నిలుచుకొని వారి ఓటును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

రొంపిచెర్లలో 77.4 శాతం ఓట్ల నమోదు

గుడిపల్లిలో పోలీసులు పరిశీలన

నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 77.4శాతం ఓట్లు నమోదైనట్లు సోమవారం ఎన్నికల అధికారి ప్రసాద్ నాయుడు తెలిపారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి సుధాకర్రెడ్డి తెలిపారు. మండలంలో 1028 ఓట్లు ఉండగా వాటిలో 796 మంది పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 35 మందికి ఓటు ఉండగా 35 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కల్లూరు సర్కిల్ సీఐ ఆశీర్వాదం, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కార్వేటినగరం: మండలంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహనమురళీ, తహశీల్దార్ షబ్బీర్ బాషా తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 105 ఉండగా అందులో 99 ఓట్లు పోలైనట్లు తెలిపారు. పట్టభద్రులు మొత్తం 1493 మంది ఉండగా 1219 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ దస్తగిరి పర్యవేక్షించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వికలాంగుడు

మండలి ఎన్నికలో వికలాంగుడు విజకుమార్ కృష్ణాపురం గ్రామం నుండి వచ్చి వికలాంగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా వెళ్లి తన ఓటుహక్కును వినియోగించుకున్నాడు.

బంగారుపాళ్యంలో బారులుతీరిన ఓటర్లు

మండలంలో 82.47 శాతం ఓట్లు నమోదు

వి.కోట: నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 82.47శాతం ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారి రమేష్రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.28శాతం ఓట్లు పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి రిజ్వాన్వల్లి తెలిపారు. మండలంలో గ్రాడ్యుయేట్ 1752 ఓట్లు ఉండగా వాటిలో 1445 మంది, ఉపాధ్యాయ ఓట్లు 134 ఉండగా,125 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుడిపల్లి: మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ 1057 ఓట్లకు గాను 890, టీచర్స్ 72 ఓట్లకు గాను 56 పోలైనట్లు గుడిపల్లి ఆర్ఓ తెలిపారు. గ్రాడ్యుయేట్స్ 84 శాతం, టీచర్స్ 72శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పంలో మొత్తం 1684 ఓట్లకు గాను 1294, ఉపాధ్యాయులు 79 గాను 71 ఓట్లు పోలైనట్లు మండల తహశీల్దార్ పుల్లారెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

బంగారుపాళ్యం : పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పట్టభద్రులు ఓట్లు మొత్తం2260 ఉండగా 1829 పోల్ అవ్వగా 82.8శాతం ఓటింగ్ నమోదుకాగా, ఉపాధ్యాయులు 145 ఓట్లకు గాను 134 పోలై 92.4శాతం నమోదైందని, తహశీల్దార్ బెన్రాజ్, సీఐ నరసింహారెడ్డిలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా బూత్ నెంబర్ 287లో ఎండదెబ్బకు ఒక యువతి సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే స్థానిక పోలీస్ సిబ్బంది రక్షక వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

నగరిలో వికలాంగులకు సాయం చేస్తూ

పులిచెర్ల: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ను ఎప్పటికప్పుడు తహశీల్దార్ అమర్నాథ్, ఎంపీడీఓ సుగుణమ్మ, ఎస్సై రవిప్రకాష్రెడ్డి పర్యవేక్షించారు. మండలంలో 1854 మంది పట్టభద్రుల ఓట్లకు 1332 మంది, 72 శాతం, 47 మంది ఉపాధ్యాయ ఓట్లకు 46 మంది, 98 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

రామకుప్పం: స్థానిక బాలుర జడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో టీచర్ల ఓట్లు 42కి గాను 40ఓట్లు, గ్రాడ్యుయేట్లు 1420కి గాను 1199ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

గంగాధరనెల్లూరులో జెసి పరిశీలన

పెద్దపంజాణి: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల తీరును ఎంపీడీఓ శ్రీనివాస్ విశ్వనాథ్, తహశీల్దార్ హనుమంతు పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 27మందికి గాను 26మంది ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ శాతం 96.29 నమోదైనట్లు పోలింగ్ ఆఫీసర్ రఖీభ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 925 మందికి గాను769 మంది ఓటు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 83.13 శాతంగా నమోదైనట్లు పోలింగ్ ఆఫీసర్ తాసీన తెలిపారు.

గంగాధరనెల్లూరు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో 71 శాతం పోలింగ్ నమోదు అయ్యినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘా స్వరూప్, అనంతపురం రేంజ్ డీఐజీ రవి ప్రకాష్, చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్రెడ్డి, డిఎస్పి శ్రీనివాసమూర్తి పరిశీలించారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 2417 ఉండగా అందులో 1727 ఓట్లు, ఉపాధ్యాయ ఓట్లు 96 ఉండగా 85 ఓట్లు పోలయ్యాయి.

యాదమరి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 80శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 95శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి సోమవారం తెలిపారు. మండలంలో గ్రాడ్యుయేట్ 1450 ఓట్లు ఉండగా వాటిలో 1176, ఉపాధ్యాయ ఓట్లు 59 మందికి గాను 55 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ సుమన్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల పోలింగ్ సరళిని మండల తహశీల్దార్ వై చిట్టి బాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్ పర్యవేక్షించారు.

నగరి: ఎమ్మెల్సీ ఎన్నికలు నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రుల ఓటింగ్ 83.27 శాతం, ఉపాధ్యాయుల ఓటింగ్ 93.02 శాతం పోలయ్యాయి. డీఎస్పీ రవికుమార్ పోలింగ్ కేంద్రంలో ఉంటూ భద్రతాచర్యలను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్లు చంద్రశేఖర్రెడ్డి, వెంకట్రాయలు, నాగరాజు, ఎంపీడీవోలు చంద్రమౌళి, సతీష్, వేణు, పుత్తూరు డివిజన్లో ఇన్ఛార్జి డీఎస్పీ రామరాజు, తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యం ఎన్నికల విధుల్లో ఉన్నారు.

పెళ్లిబట్టలతో నేరుగా...



రొంపిచెర్ల : పెళ్లిపీటల మీద నుంచి నవవరుడు నేరుగా వచ్చి పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకోవడం పోలింగ్బూత్ వద్ద చర్చగా మారింది. రొంపిచెర్ల మండలం చెంచమరెడ్డిగారిపల్లికి చెందిన లవకుమార్కు సోమవారం ఉదయం 9 గంటలకు టిటిడి కల్యాణ మండపంలో వివాహం జరిగింది. అయితే కాణిపాకం ఆలయంలో 12 గంటలకు వధూవరులు ఇరువురూ కలిసి పూజ చేసుకునేందుకు నమోదు చేసుకున్నారు. సమయం తక్కువగా ఉండడంతో వివాహం అయిన వెంటనే టిటిడి కల్యాణ మండపం నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. అతను తిరుపతిలోని రిలయన్స్ స్టోర్లో పనిచేస్తున్నాడు. పెళ్లిబట్టలతో ఉన్న వరుడుని చూసి ఓటర్లు అందరూ ఆశ్చర్యచకితులయ్యారు.

ఆర్‌ఆర్‌ఆర్ టీంకు మంత్రి రోజా అభినందనలు

ప్రజాశక్తి-నగరి: తెలుగు పాట ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లిన ఆర్‌ఆర్‌ఆర్ టీంకు మంత్రి ఆర్కే రోజా అభినందనలు తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌ఆర్ ఆర్ చిత్రంలోని నాటునాటు అనే పాట అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ వేదికపై రెపరెపలాడించిందన్నారు. తెలుగువారి కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణి, నటీనటులకు, ఆర్‌ఆర్‌ఆర్ చిత్ర బందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

చాట్ దుకాణం మూసివేత

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చాట్ దుకాణంలో బూజు పట్టిన బ్రెడ్ వినియోగిస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వీడియోలపై నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ స్పందించారు. సదరు చాట్ దుకాణాన్ని తనిఖీచేసి చర్యలు తీసుకోవాలని నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య సోమవారం గిరింపేట రిలయన్స్ మార్ట్ వద్దనున్న బాలాజీ చాట్ దుకాణాన్ని తనిఖీ చేశారు. నాణ్యత కలిగిన, తాజా ఆహారపదార్థాలనే వినియోగదారులకు అందించాలని హెచ్చరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరిస్తూ చాట్ దుకాణాన్ని మూయించారు. నగరంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, ఇతర తినుబండారాల దుకాణాల్లో ప్రమాణాల మేరకు శుభ్రత పాటించాలని, దాన్ని మీద ఆహార పదార్థాలను వినియోగించాలని, లేనిపక్షంలో సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

16న బస్టాండులోని స్థలానికి వేలం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఈనెల 16న స్థానిక మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఖాళీ స్థలాన్ని టెండర్ల ద్వారా వేలం వేయడానికి ఉన్నతాధికారుల నుండి అనుమతి మంజూరైనట్లు పలమనేరు డిపో మేనేజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న 0.42లోని ఖాళీ స్థలం, భవనం, కళ్యాణ మండపం, కార్ పార్కింగ్, హోటల్, మండీలను ప్రభుత్వ అనుమతి పొందిన వ్యాపారస్తులకు టెండర్లతో పంపిణీ చేపడుతున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 16న ఉదయం 11 గంటలకు బస్టాండ్ ప్రాంగణంలో జరిగే టెండర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి సమాచారానికి పలమనేరు డిఎం 9959225678, చిత్తూరు డిఎం 7382874544 నెంబర్లను సంప్రదించాలన్నారు.

తేనెమంచు పురుగు నివారించాలి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రస్తుతం మామిడి నిండు పూత పిందెకట్టే దశలో ఉందని.. ఈ దశలో తేనె మంచుపురుగు, తామరపురుగులు ఆశించి తీవ్రంగా నష్టపరుస్తాయని మండల ఉద్యానశాఖాధికారి శివకుమారి రైతులకు సూచించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి తోటల్లో తేనెమంచు పురుగు అధికంగా ఉందని.. తల్లి పురుగులు, పిల్ల పురుగులు గుంపులుగా చేరి లేత పిందెల నుంచి రసాన్ని పీలుస్తాయని.. లేత ఆకులను ఆశించినప్పుడు ఆకుల చివర్ల అంచులు మాడిపోతాయని తెలిపారు. ఈ పురుగులు విసర్జించిన తేనెలాంటి పదార్థం ఆకులపై, పూత, కాయలపై పడి నల్లని మసి ఏర్పడుతుందన్నారు. పూత, పిందె సమయంలో ఈ పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందని తెలపారు. మిగిలిన సమయాల్లో ఇవి తక్కువగా చెట్ల మొదలు, కొమ్మల బెరడులోని చీలికలో, లేదా ఆకులపై ఉంటాయని తెలిపారు. పిల్ల పురుగుల దశ రెండు నుంచి నాలుగు వారాలుంటుందని.. దీని నివారణకు ఇమిడా క్లోప్రిడ్ నాలుగు మి.లీలు లేదా థయోమిథాక్సిమ్ మూడు గ్రాముల పొడి మందు లేదా బుప్రోఫెజిన్ ఒక మి.లీ లేదా క్లో థయోనిడిన్ పదిహేను గ్రాముల పొడిమందు లీటర్ నీటికి కలిపి చెట్టు మొత్తం తడిచేలా పిచికారీ చేయాలన్నారు. రెండో తామర పురుగులు ఇవి పిందె ఏర్పడే దశలో తోలుపై గోకి రసాన్ని పిలుస్తాయన్నారు. ఇవి ఆశించిన కాయలపై రాతి మంగు ఏర్పడి కాయల నాణ్యత దెబ్బతింటుందని.. దీని నివారణకు అసిఫేట్ డబ్ల్యూపీ పొడి మందు ఒక గ్రాము లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలని తెలిపారు. సందేహాలకు హార్టికల్చర్ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

నేడు చలో మచిలీపట్నం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం చలో మచిలీపట్నం పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ 10వ ఆవిర్భావదినోత్సవ వేడుకలలో భాగంగా మచిలీపట్నంలో నిర్వహిస్తున్న దిగ్విజయ సభను గూడూరు నియోజకవర్గం నుంచి వందలాది మంది కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముందుగా గూడూరు పార్టీ కార్యాలయంలో జనసేన జెండాను ఎగురవేసి, బహిరంగసభకు బయలుదేరుతారని..ఉదయం 6.30 గంటలకు గూడూరు పార్టీ ఆఫీస్ వద్ద హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శులు నాగార్జున, రాజా, అవినాష్, శంకర్, ధన, శివ వసంత, పట్టణ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

క్రాంప్టన్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా ఏర్పాటుచేసిన క్రాంప్టన్ షోరూంను ఆ కంపెనీ సేల్స్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఆర్ ఎం ఉదయ్ గోకర ప్రారంభించారు. స్థానిక లీలామహల్ సర్కిల్ వద్ద తిరుమల బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆ షోరూం వద్ద వారు మాట్లాడుతూ క్రాంప్టన్ కంపెనీకి చెందిన అత్యధిక సాంకేతికతతో తయారుచేసిన వంట గది వస్తువులు, గ్యాస్ స్టవ్‌ల ఇతరత్రా వస్తువులు ఇక్కడ లభ్యం అవుతాయన్నారు. వీటిని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు స్టోర్ మేనేజర్ కిరణ్ కుమార్ ఫోన్‌నంబరు 9392447246 నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో యజమాని సి.ఎస్. హేమాద్రి, ఎస్ఎం కర్ణ, ఉదయ్ కుగాజి, మంతోష్ కుమార్, ఉదయ రాజా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం నుంచీ ఈనెల 18వ తేదీ వరకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించేందుకు వైద్యఆరోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో ఒకటి నుండీ 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు అల్బెండోజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నారు. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండోజోల్ 200 ఎంజీ అలాగే 12 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు అల్బెండోజోల్ 400 ఎంపి ఒక మాత్ర చప్పిరించాలి. దీని వలన పిల్లల కడుపలోని నులిపురుగు లు, కొంకి పురుగు, బద్దెపురుగు, గుండ్రని పురుగులు నివా రించబడతాయి. ఇందు కోసం ప్రతిఏటా నులిపురుగులు నివారణ దినోత్సవం మార్చి 14వ తేదీన పురస్కరించుకొని జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలోని విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ అల్బెండోజోల్ మాత్రలు పంపిణీ చేస్తోంది.

3,55,147 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు 2,420 మంది పిల్లలకు 9,5,954, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలోని 2,689 పాఠశాలలోని 22,7, 335, ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్, నర్సింగ్, ఐటిఐ, పాలటెక్నిక్, డిగ్రీ 186 కాళాశాలల్లోని పిల్లలకు అల్బెండోజోల్ మాత్రలు సోమ వారం నుండీ ఈనెల 18వ తేదీ వరకు పంపిణీ చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాలోని పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలోని పిల్లలకు ఏఎన్ఎంల ద్వారా మాత్రలు పంపిణీ చేయను న్నారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మాత్రలు తీసుకున్న తరువాత పిల్లల చేత మాత్రలు మింగిస్తారు. ఈకార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సీడీపీఓల ద్వారా నిర్వహించేందుకు వైద్యఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేసింది. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్బెండోజోల్ మాత్రల పంపిణీ వంద శాతం విజయంతం చేసేందుకు వైద్యఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆయా ప్రాంతాల్లో అధికారుల ద్వారా ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నారు.

పీడీఎఫ్ అభ్యర్థుల విజయమే లక్ష్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రజాసంఘాల నాయకులు పనిచేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేష్, సీపీఐ పట్టణ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యాయుల సంఘం యూటీఎఫ్ నాయకులు ఎస్ఎస్ నాయుడు, దాసరి మునెయ్య, ఎస్టీయూ నాయకులు పవన్‌కుమార్, శ్రీనివాసరాజు, ఏపీటీఎఫ్ నాయకులు నరేంద్రకుమార్‌ల ఆధ్వర్యంలో పీడీఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. వికలాంగులకు సహకారం అందిస్తూ ఓటర్లను కేంద్రం వద్దకు తీసుకెళ్లి ఓటు వేయించారు. అలాగే చంటిపిల్లలతో వచ్చిన మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందించారు. ఓటర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు.

డేటా సైన్సుతో విద్యార్థులకు భవిష్యత్తు

ప్రజాశక్తి - క్యాంపస్ : డేటా సైన్స్ వలన సైన్స్ రంగంలో అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని తిరుపతి ఐఐటి డైరెక్టర్ ఆచార్య కేఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సాంఖ్యక శాస్త్ర విభాగం, ప్రాబబిలిటీ స్టాటిస్టిక్స్ ఇండియన్ సొసైటీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సావేరి అతిథి గహంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టాటిస్టిక్స్ అసోసియేషన్ మొదటి వార్షిక సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ నిర్వహణలో గణాంకాలను అన్వయించడం, డేటా సైన్స్‌ని ఉపయోగించి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను కూడా ఉద్దేశించి ప్రసంగించారు. కెనడాలోని ఎమెరిటస్ ప్రొఫెసర్ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంలోని ప్రధాన వక్త ప్రొ.ఎ.ఎం.మథాయ్ ఐఎస్ పిఎస్ డేటా సైన్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేసి, తన అందమైన జీవిత అనుభవాలను పంచుకోవడంతో మానవజాతి అభివద్ధికి వ్యవస్థీకత జీవన విధానం గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజిని, ప్రస్తుత పరిస్థితుల్లో డేటా సైన్స్‌ను ఉపయోగించుకునే సందేశాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ స్టాటిస్టిక్స్ అసోసియేషన్ మొదటి వార్షిక సమావేశాన్ని ప్రారంభించారు. ప్రొఫెసర్ వి.తంగరాజ్, మాజీ డైరెక్టర్, రామానుజన్ ఇనిస్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ మ్యాథమెటిక్స్, చెన్నై, ప్రొఫెసర్ జి.శంకరనారాయణన్ జయంతి శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించి, ప్రొఫెసర్ జి.శంకరనారాయణన్ జీవిత చరిత్రను వివరించారు. డాలర్స్ గ్రూప్ చైర్మన్, తిరుపతి డా.సి.దివాకర్ రెడ్డి సామాజిక బాధ్యత గురించి విద్యార్థులకు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.శంకరనారాయణన్, ప్రొఫెసర్ పి. కష్ణమూర్తి, ఆచార్య వి తంగరాజ్, ఆచార్య పి.ఆర్.విట్టల్, ఆచార్య వి.కోదండరామిరెడ్డి, మాజీ రిజిస్ట్రార్, ద్రావిడ విశ్వవిద్యాలయం, ఒఆర్ సొసైటీ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. రాజశేఖర రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాటిస్టిక్స్ విభాగం హెడ్ ఇంచార్జి డా.ఎం.శివపార్వతి , పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీపద్మావతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: చెన్నై నగరంలోని జిఎన్ చెట్టి వీధిలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ విగ్రహప్రతిష్ట కార్యక్రమం సోమవారం నిర్వహించింది. మార్చి 17వ తేదీన మహాకుంభాభిషేకం, ప్రాణప్రతిష్ట జరుగనుంది. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం విష్వక్సేనారాధన, మత్సంగ్రహణం, అంకురార్పణతో మహాకుంభాభిషేకం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలిరోజు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వాస్తు హోమం, పర్యాగ్నికరణం, అగ్నిమథనం, చతుష్టానార్చన, అగ్ని ప్రతిష్ట, మూర్తి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు చతుష్టానార్చన మూర్తి హోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, విమానాధివసం కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఇఇ మనోహరం, విజిఓ మనోహర్, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే టీటీడీ విద్యాసంస్థలకు గుర్తింపు

- జేఈవో సదా భార్గవి
- 245 మంది విద్యార్థులకు అఛీవర్ అవార్డుల ప్రదానం
- ఇతర విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకే సక్సెస్ మీట్

ప్రజాశక్తి-క్యాంపస్: విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర విభాగాల అధికారుల సమిష్టి కృషితోనే టీటీడీ విద్యాసంస్థలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జేఈవో సదా భార్గవి తెలిపారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం స్టూడెంట్స్ సక్సెస్ మీట్ - అఛీవర్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, కల్చరల్, కో కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్మెంట్స్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 245 మంది విద్యార్థులకు 10 గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ ఇటీవల టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్, ఎస్వీఎస్ ఆర్ట్స్ కళాశాలకు ఏ గ్రేడ్, శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్.బి.ఏ గుర్తింపు లభించాయని చెప్పారు. టీటీడీ సామాజిక బాధ్యతగా 33 విద్యాసంస్థల్లో 20 వేల మందికి పైగా విద్యార్థులకు విద్యాదానం చేస్తోందని తెలిపారు. వీటిలో డిగ్రీ, పీజీ కళాశాలలు, జూనియర్ కళాశాల, పాఠశాలలు, సంగీత, నృత్య కళాశాల, శిల్పకళాశాల, అనాథ విద్యార్థుల కోసం బాలమందిరం నడుస్తున్నాయని తెలిపారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాథశర్మ మాట్లాడుతూ నిజాయితీతో కష్టపడితే విజయం సిద్ధిస్తుందన్నారు .గురువుల ద్వారా నేర్చుకునే విద్య మనిషిని గొప్పవాడిని చేస్తుందన్నారు. సత్యానికి కట్టుబడి కష్టపడి పని చేసే వ్యక్తికి సృష్టి మొత్తం సహకరిస్తుందని తెలియజేశారు. పెద్దవాళ్లపై గౌరవం, భగవంతునిపై భక్తితో విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. టీటీడీ చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర మాట్లాడుతూ శ్రీకృష్ణార్జునుల్లాగా గురు శిష్యుల సంబంధం ఉండాలన్నారు. అస్త్రాలను పక్కన పెట్టిన అర్జునుడికి శ్రీకృష్ణుడు కర్తవ్యాన్ని బోధించి యుద్ధానికి సిద్ధం చేసినట్టుగా, విద్యార్థులకు గురువులు కర్తవ్యబోధ చేయాలని సూచించారు. టీటీడీ విద్యాశాఖ అధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ విద్యా విభాగం ఆధ్వర్యంలో మొదటిసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలతో స్ఫూర్తి పొంది చక్కగా రాణించాలని కోరారు. శ్వేత డైరెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ టీటీడీ విద్యా సంస్థలకు ప్రస్తుతం స్వర్ణయుగం నడుస్తోందన్నారు. సమర్థులైన అధికారుల పర్యవేక్షణలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని కోరారు. టీటీడీ విద్యా విభాగం సలహాదారు ఎల్ఆర్.మోహన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఈవో గోవిందరాజన్ ప్రసంగించారు. ఏపీఆర్ఓ కుమారి పి.నీలిమ, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డా. కృష్ణవేణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. కళాశాలలు, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపాళ్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాల వరుస చోరీలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతుండటంతో పుత్తూరు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పుత్తూరు రైల్వేస్టేషన్‌లో గత ఆరు నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతున్నా.. రైల్వే స్టేషన్ అధికారులు గాని, పుత్తూరు పోలీసులు గాని పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. గత గురువారం పుత్తూరు పట్టణానికి చెందిన భీమయ్య అనే వ్యక్తి తమ కుమార్తెను రైలు ఎక్కించేందుకు ద్విచక్ర వాహనాన్ని రైల్వే స్టేషన్ ముందు పార్క్ చేసి 20 నిమిషాల తర్వాత వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం లేదు. పుత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వేస్టేషన్లో ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ లేదు. ప్రజలు నిత్యం తిరుపతి–చెన్నై ప్రాంతాలకు ఉద్యోగ, వ్యాపార రీత్యా, వెళుతున్నారు. ద్వి చక్రవాహనాలను రైల్వే స్టేషన్ ముఖద్వారం వద్ద పెడుతున్నారు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి ద్విచక్రవాహనాలు కనపడలేదని లబో దిబోమంటున్నారు. పుత్తూరు రైల్వే స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని దిగువ వీరారెడ్డిపల్లి ప్రాంతంలో సోమవారం ఉదయం గంజాయి రవాణా, సరఫరా చేస్తున్న ముగ్గురిని గూడూరు ఎస్ఈబీ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. సెబ్ సీఐ విజయకుమార్ కథనం మేరకు.. వీరారెడ్డిపల్లి ప్రాంతంలో నివసిస్తున్న షేక్ అబ్దుల్ రహీం ఇంట్లో సోదాలు నిర్వహించి 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, గంజాయిని సరఫరా చేసిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన మల్లోజు స్వరూపా, తూర్పాటి రాములును అరెస్టు చేశారు. విచారణలో భాగంగా తుని, నర్సీపట్నం ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి అబ్దుల్ రహీంతో అమ్మకాలు జరుపుతున్నారని, నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నామని తెలిపారు. సెబ్ దాడులలో యస్సై శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ సింగ్, కానిస్టేబుళ్లు రమేష్, ప్రసాద్, రాంప్రసాద్, భాషా, రవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

సింగపూర్‌కు తరలిన మృతదేహాలు

ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ పరిధిలోని ధర్మాపురంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందిన దంపతులు యువరాజన్, నాగజ్యోతి మృతదేహాలను సింగపూర్‌కు తరలించారు. సోమవారం సింగపూర్ నుంచి వచ్చిన నాగజ్యోతి తండ్రి వరదరాజు, చిన్నాన్న షణ్ముగనాథన్ పోలీస్‌స్టేషన్‌లో, ఆసుపత్రిలో రికార్డుల వ్యవహారాలను ముగించి మతదేహాలను తీసుకెళ్లారు. మార్చురీలోని మృతదేహాలను చూసి వారు విలపించడం అక్కడ ఉన్న వారితో కన్నీరుపెట్టిం చింది. ఈ సందర్భంగా షణ్ముగనాథన్ మాట్లాడుతూ యువరాజన్ సింగపూర్‌లోని హుయ్ టంగ్ కాంట్రాక్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడని, నాగజ్యోతి అక్కడే టీచర్‌గా పనిచేస్తోందన్నారు. ఒక కుమారునితో ఏ చింతా లేకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబంలో విధి ఒక్క సారిగా తీరని విషాదాన్ని మిగిల్చిందన్నారు. దైవ దర్శనానికి వచ్చిన వారిని దేవుడు ఏకంగా తన వద్దకే తీసుకెళ్లాడని, చిన్న తనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న వారి కుమారుని చూస్తే కడుపు తరుక్కుపోతుందంటూ విలపించాడు. మత దేహాన్ని బంధువుల సమక్షంలో సింగపూర్‌లోని మండాయ్ క్రిమెటోరియం శ్మశాన వాటికలో దహనం చేస్తామన్నారు.

నారాయణకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కోట: కోట మండలం గూడలి పంచాయతీ ప్రకాశం కాలనీలో నివాసముంటున్న కటికాల నారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉంటున్నాడు. దీంతో శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య, వెంపులూరు బాబురావు చేతుల మీదుగా సోమవారం నెల్లూరుకు చెందిన ఓరుగంటి ఫనేంద్ర కుమార్ సహకారంతో రమణయ్యకు అందించారు. దాతలకు రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ డీసీసీ అధ్యక్షులు సుధాకర్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-పలమనేరు: మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర సమరయోధులు ఎంఎం రత్నం సతీమణి, మాజీ డీసీసీ అధ్యక్షులు సుధాకర్ మాతృమూర్తి శారదమ్మ సోమవారం ఆకస్మికంగా మతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అమరనాథ రెడ్డి, ఎమ్మెల్యే వెంకటే గౌడ లు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారి కుటుంబీకులను వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండి సుధా, టిడిపి నాయకులు ఆర్‌బిసి కుట్టి, ఖాజాపీర్, సుబ్రహ్మణ్యం గౌడ్, గిరిబాబు, నాగరాజ్, మదన్, శ్రీధర్, సుబ్బ నాగయ్య, నదీమ్, సాధిక్ తదితరులు సంతాపాన్ని తెలిపారు.

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు–కలికిరి మార్గంలో ఉన్న కందూరు వంకలో ముందస్తు సమాచారం మేరకు పోలీసులు సోమవారం నిఘా పెట్టారు. కలికిరి నుండి వేగంగా వచ్చిన ఒక కారు అటవీ శాఖ వారు ఆపినా వారు ఆపకుండా వెళ్లిపోవడంతో అనుమానం వచ్చి కారును వెంబడించి పట్టుకొనగా కారులోని వారు పారిపోవడానికి ప్రయత్నించే సమయంలో ఒకరిని పట్టుకొని విచారించారు. అక్రమంగా ఎర్రచందనం దుంగలు తరలిస్తున్నట్లు తెలపడంతో ఆ వ్యక్తిని అరెస్టు చేసి రూ.10 లక్షల విలువైన 175 కేజీల 6 ఎర్రచందనం దుంగలను, టయోటా కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు పీలేరు డిఎఫ్‌ఓ కిరణ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎన్ వెంకటరమణ తెలిపారు. కారులోని వ్యక్తులు, డ్రైవరు పారిపోగా తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన దొరసామి పట్టుబడినట్లు, అతన్ని పూర్తిస్థాయిలో విచారించగా పారిపోయిన వారిలో రమేష్, సురేష్, గణేష్, కష్ణ, రాము, కారు డ్రైవర్ ఉన్నారని, వీరందరూ తమిళనాడుకు చెందిన వారిని అతను తెలిపినట్టు అటవీ శాఖ వారు తెలియజేశారు. పారిపోయిన వారిని త్వరలో పట్టుకుని అరెస్టు చేస్తామని అధికారులు తెలిపారు. పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలను, టయోటా కారును ఎఫ్ఆర్ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ పార్టీ కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎఫ్‌బిఓ లు ప్రతాప్, కుప్పు స్వామి, డ్రైవర్ చరణ్, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

అన్నమయ్య జిల్లా బాలపల్లి రేంజి అటవీ ప్రాంతంలో...

పజాశక్తి-తిరుపతి(మంగళం): అన్నమయ్య జిల్లా బాలపల్లి రేంజి అటవీ ప్రాంతంలో 13 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కె.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఏఆర్ ఆర్ఐ కే.సురేష్‌కుమార్ రెడ్డికి చెందిన ఆర్ ఎస్ఐ కె.సురేష్ బాబుకు చెందిన బందం ఆదివారం కూంబింగ్ చేపట్టాయన్నారు. తిరుమల చేరుకుని అక్కడ నుంచి అన్నదమ్ముల బండ మీదుగా అన్నమయ్య జిల్లా బాలపల్లి రేంజ్‌కు చేరుకున్నామన్నారు. సోమవారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో కంగుమడుగు ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించగా వారిపై టార్చ్ లైట్లు వేసి లొంగిపోవాలని హెచ్చరిస్తూ వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశామన్నారు. వారు దుంగలు పడేసి చీకట్లో పొదల మధ్య పారిపోయారన్నారు. ఆ ప్రాంతంలో 13 ఎర్రచందనం దుంగలను స్వాధీ నం చేసుకున్నామన్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీస్ స్టేషన్ సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

రాజంపేటలో...

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అన్నమయ్య జిల్లా రాజంపేట అటవీ ప్రాంత పరిధిలో సోమవారం ఉదయం 19 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన రాఘవేంద్ర బందం అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్ పింఛా సెక్షన్ లో కూంబింగ్ నిర్వహిస్తుండగా జిల్లేళ్లమంద ఫారెస్ట్ బీట్ పరిధిలోని నల్లబండలు, పోరాకనుమల మధ్య కొంత మంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారన్నారు. టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి వారు దుంగలను పడేసి పారిపోయారన్నారు. ఆ ప్రాంతంలో 19 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించామన్నారు. ఎస్ఐ మోహన్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసు కుంది. బత్తులవల్లం గ్రామానికి చెందిన కళ్యాణ్ యాదవ్ ఆదివారం రాత్రి తడ నుంచి ద్విచ్రవాహనంపై ఇంటికి వస్తుండగా ఎదురుగా తడ వైపు వెళతున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.